జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
ఆదివారం | 7 | నవంబర్ | 2025 | పేజీలు : 9

## మల్లన్న కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

50గదులు సత్రం, రహదారి పనులకు పరిశీలన



6 లో



- విద్యావంతులకు అవకాశమివ్వండి
- కేంద్రనిధులు ఆగినందుకే ఎన్నికలు
- బిజెపి మద్దతు -అభ్యర్థులను గెలిపిస్తే 25 లక్షల నిధులు
- పనులు మావి.. పాలాభిషేకాలు వారివి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

# వేలంపాటలు ఇదేం పద్ధతి

సిద్దిపేట,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): గ్రామానికి మంచి చేసే వ్యక్తులను ఎన్నుకునే పంచాయతీ ఎన్నికల్లో ప్రస్తుత సంఘటనలు అత్యంత దురదృష్టకరమని మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం.రఘునందన్ రావు అన్నారు. కుల,మత, వర్గ ,వర్ణ విభేదాలు లేకుండా అందరికీ సమాన ఓటు విలువను కల్పిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిహాసం చేస్తూ సర్పంచ్ పదవులకు వేలం పాటలు జరుగుతుండటం సిగ్గుచేటు అన్నారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మిగతా 2లో..

## అధిక ధరలకు యూరియా అమ్మకాలు పట్టించుకోని వ్యవసాయ శాఖ



6 లో

# సామాజిక స్పృహ తప్పనిసరి





- జీవిత పాఠాలు నేర్పించాలి
- తల దించి చదివితే ఉన్నత స్థాయి
- మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): ఎంత చదువున్నా సామాజిక స్పృహ కలిగిఉండటం అత్యంత ముఖ్యమని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. గొప్ప గొప్ప చదువులు అవసరమేనని, ఆ చదువులు పది మందికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో మిగతా 2లో..

## ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య

**మృతురాలి భర్త ,అత్త, మామల మీద అనుమానం**

**మృతురాలి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

దుబ్బాక డిసెంబర్ 06( ప్రజా జ్యోతి): తన ఇంట్లోనే ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పెద్దోళ్ల సుష్మ(32)కు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో పెద్దోళ్ల శ్రీకాంత్ తో 12 సంవ త్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా భర్త, అత్త, మామల నుంచి పలు రకాలుగా వేధింపులు ఎక్కువయ్యాయి అం టూ సుష్మ వారి తల్లిదండ్రుల వద్ద తరచు వాపోయేది. దీనితో తల్లిదండ్రులు ఆమెకు తరచుగా నచ్చచెప్పేవారు. ఈ క్రమంలో శనివారం సుష్మ తిమ్మాపూర్ లోని భర్త ఇంట్లోనే ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు సుష్మ పుట్టింటి వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక 100 పడకల ఆసుపత్రికి తరలించారు. తమ కుమార్తె మృతికి అల్లుడు శ్రీకాంత్, అత్త ఎల్లవ్వ, మామ బాబు పై తమకు అనుమానం ఉందంటూ మృతురాలి తల్లి ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదుతో దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**చికిత్స పొందుతున్న మరో యువకుడు**



నంగునూరు, డిసెంబర్ 6(ప్రజా జ్యోతి): నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల సాగర్(19) యువ కుడు శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం ఉద యం మృతి చెందాడు. అదే గ్రా మానికి చెందిన మరో యువకుడు ఎనగందుల విశాల్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతు న్నాడు. శుక్రవారం రాత్రి సాగర్, విశాల్ ఇద్దరూ ద్విచక్ర వాహనంపై నంగునూరు నుంచి రాంపూర్ వైపు వస్తుండగా మండల పరిషత్ కార్యాలయ సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే వీరిని నంగునూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం సిద్దిపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ సాగర్ మృతి చెందాడు.

# వేలంపాటలు ఇదేం పద్ధతి



మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ బీరు బిర్యాని డబ్బులకు ఓటును అమ్ముకోవద్దని పాదతరం నాయకులను పక్కనపెట్టి నిజాయితీ కలిగిన యువకులు విద్యావంతులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు నేడు పెద్దపెద్ద చదువులు చదివి అవసరమైతే చేస్తున్న ఉద్యోగాలను వదిలి పుట్టిన ఊరుకు సేవ చేద్దామని సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేద్దామని వస్తే, ఇక్కడ జరుగుతున్న వేలం పాటలను చూసి విస్తుపోతున్నారని ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నా ఇంకా పల్లెల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని గమనించిన భారత సర్కార్ దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిధులను పల్లెలకు పంపుతుందన్నారు. గత రెండేళ్లుగా పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవటంతో కనీస సౌకర్యాలు కల్పనకు పంచాయతీ సెక్రటరీలు చేసిన ఖర్చులు లక్షలు దాటి అప్పుల పాలయ్యే స్థితికి వచ్చారని, చివరకు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగితే తప్ప ఎన్నికలు నిర్వహించాలని సోయి ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రూ.3,500 కోట్ల నిధులు ఆగినందునే ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయని ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి మంచి వ్యక్తులను గెలిపించుకోవాలన్నారు.

### నిధులు లేవంటూనే గ్లోబల్ సమ్మిట్..

ఒకవైపు ఉద్యోగ విరమణ పొంది రెండేళ్లు అవుతున్నా వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా నిధులు లేవంటూ సాకులు చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైజింగ్ తెలంగాణ, గ్లోబల్ సమ్మిట్ అంటూ హంగు ఆర్భాటాలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష పార్టీల శాసన సభ్యులకు నిధులు ఇచ్చే పరిస్థితి లేదని, సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక లల్లో బీఆర్ఎస్ శాసనసభ సభ్యులు ఉన్నారని, అలాంటప్పుడు పంచాయితీ ఎన్నికల్లో ఆ పార్టీ మద్దతు వ్యక్తులను గెలిపిస్తే వారు నిధులు ఎక్కడి నుండి తెస్తారన్నారు. కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ రూపాయి ఇవ్వదు, బీఆర్ ఎస్ మద్దతు అభ్యర్థులు గెలిచినా లాభం లేదు, బిజెపి మద్దతు అభ్యర్థులను గెలిపించుకోవటం ద్వారా పార్లమెంట్ సభ్యులుగా తాను ఉన్నందున నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.

### ఎంఎల్ఏ లది విచిత్ర తీరు...

సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట శాసనసభ్యుల తీరు విచిత్రంగా ఉందని ఎంపీ మండిపడ్డారు. ఒకరు దేవునిలా బ్రేక్ దర్శనాలు ఇస్తే, మరో శాసనసభ్యులు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచేందుకు మాత్రమే నియోజకవర్గానికి వస్తూ, వ్యాపార యావ తప్ప ప్రజలను పట్టించుకోరన్నారు. మరో ఎమ్మెల్యే ప్రతి రోజు పేపర్ లో ఫోటో లేకుండా నిద్రపోడని,వీరి నియోజకవర్గాలకు రూపాయి రాదని అలాంటప్పుడు గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయన్నారు.

### గెలిపిస్తే 25 లక్షల నిధులు.....

పంచాయితి ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలో బిజెపి మద్దతు అభ్యర్థులను గెలిపిస్తే ఒక్కో గ్రామానికి రూ.25 లక్షల నిధులను అభివృద్ధి కోసం ఇస్తానని ఎంపీ రఘునందన్ రావు ప్రకటించారు. గతంలో శాసన సభ్యులుగా పని చేసిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా సీఎస్ ఆర్ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని, ఇప్పుడు కూడా ఎంపీ నిధుల్లో 65 శాతం నిధులను సిద్దిపేట నియోజకవర్గంలోని సగం ఆగిన పనులకు కేటాయించి పూర్తి చేయించానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, తోడుపునూరి వెంకటేశం, తుంగ కనకయ్య, చింత సంతోష్, బొల్లావేని యాదగిరి,కెమ్మసారం సంతోష్,మార్కం డేయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ తప్పనిసరి







మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్(టిపిఎస్ ఏ) ఆవిర్భావ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తల్లి తండ్రులు జన్మనిచ్చి, పెంపకం నేర్పితే జ్ఞానం ,జీవిత పాఠాలు నేర్పేది గురువులేనన్నారు. గురువులు లేని విద్య గుడ్డి విద్య అన్న నానుడి ముమ్మాటికి నిజమని, గురువు చెప్పింది ఎవరైతే వింటారో వారు భవిష్యత్ లో ఉన్నతంగా రాణిస్తారన్నారు. టీపి ఎస్ ఏ కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవిత పాఠాలు కూడా నేర్పించాలని, అప్పుడే జీవితం అంటే ఏమిటో విద్యార్థులకు అర్థమవుతుందన్నారు. చదువుకుపేదరికం అడ్డుకాదని, క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత స్థాయికి తీసుకువెళుతుం దన్నారు. టిపిఎస్ ఏ లో భాగస్వామ్యం అయిన పాఠశాలలుచదువుతో పాటు జీవిత పాఠాలు చెబుతున్నారని, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయన్నారు.యోగా, వ్యాయామం కూడా విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు.చదువుకునే వయసులో చదువుకోవాలని అప్పుడే జీవితంలో ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. మొక్కగా వంగనిది, మానై వంగదని, గురువు, అమ్మానాన్నలు చెప్పింది వింటే గొప్పవాళ్ళు అవుతారన్నారు. ఎప్పటి పనులు అప్పుడే చేయాలని, వాయిదా పద్ధతి మంచిది కాదన్నారు. జీవితంలో గొప్పవాళ్ళు కావాలంటే వాయిదాలు పనికిరావని, రేపటి పనిని ఇప్పుడే చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఫోను బద్ధ శత్రువని, పుస్తకం మంచి నేస్తామని, ఫోన్ అవసరం కోసం మాత్రమే వినియోగించాలన్నారు. రిల్స్, ట్విటర్, ఫేస్ బుక్ జీవితాన్ని నాశనం చేస్తుందని, సెలవులు వస్తే మంచి పుస్తకం కొనివ్వమని తల్లిదండ్రులను అడగాలని, పుస్తకాలు చదివివాడు చెడిపోయిన సందర్భం లేదన్నారు. అమెరికాలో రెండవ తరగతి నుండే పుస్తకాలు చదివే అలవాటు ఉంటుందన్నారు. చదువుకునే వయస్సులో చదువుకోవాలని, చదివే వయస్సులో చదవకుండా నిర్లక్ష్యం చేసి తరువాత బాధ పడితే లాభం ఉండదన్నారు. తల దించి చదివినవాడు జీవితాంతం తల ఎత్తుకుని బతుకుతారన్నారు.జీవిత పాఠాలు, క్రమశిక్షణ నేర్పుతున్న పాఠశాలల సముహంగా ఏర్పడిన టిపిఎస్ ఏ రాష్ట్ర స్థాయికి విస్తరించాలని, సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. అంతకు ముందు ఆయా పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎం ఎల్ సి ఫారూఖ్ హుస్సేన్, టిపిఎస్ ఏ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, ప్రతినిధులు రజినీకాంత్ రెడ్డి,గోవిందారం సంపత్, లింగం, మాళవిక, ఉదయ్ కుమార్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## యశోదాలో అత్యాధునిక గుండె చికిత్స

సిద్దిపేట రూరల్ , డిసెంబర్ 06 ,(ప్రజాజ్యోతి) : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి యశోద హాస్పిటల్ అత్యాధునిక చికిత్సతో బాసటగా నిలుస్తుంది. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో 60 ఏళ్ల సింగి రెడ్డి నరసింహ రెడ్డికి మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతిలో గుండె బైపాస్ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. పెద్ద కోతకు బదులుగా చిన్న కీ-హోల్ లాంటి గాటు ద్వారా లోపలికి కెమెరా, ప్రత్యేక సాధనాలను పంపించి చేసే చికిత్సను మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ అంటారని తెలిపారు. యశోద అత్యాధునిక పరికరాలతో చికిత్సను అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమములో రాజిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతుంది



సిద్ధిపేట , డిసెంబర్ 06 ,(ప్రజాజ్యోతి) : సామాజిక సమానత్వానికి డా .బి.ఆర్ .అంబెడ్కర్ చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని సిద్ధిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని మోడరన్ బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తామన్నారు . రాజ్యాంగాన్ని మార్చి తమకు అనుకూలంగా మలుచుకుంటున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంప వేణు, సఖి, ఆనంద్, గ్యాదరి మధు, గాయాజుద్దీన్ ,హర్షద్, మున్నా, ,బాబా, సంతోష్ గౌడ్. అజ్జు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించిస్తే అభివృద్ధి హామీ చేసి చూపిస్తా

### సర్పంచ్అభ్యర్థి కొయ్యడ వెంకటేష్



కొండపాక డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ):-కొండపాక మండలం తిమ్మారె డ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నన్నుగ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని కొయ్యడ వెంకటేష్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలుపుతానన్నారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలతో మమేకమై కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ మీ వెన్నంటే ఉంటూ గ్రామాన్ని ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు .గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని తాగునీరు, పారిశుద్ధ్యము, వీధి దీపాల సమస్య లేకుండా చూడడమే ధ్యేయంగా బరిలో నిలిచానని గ్రామ ప్రజలు దయవుంచి ఆదరిస్తారని ఆదరించాలని వేడుకున్నారు తిమ్మారెడ్డిపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా మార్చటం నా ఒక్కటే ధ్యేయం అన్నారు.

# కొత్త పంచాయితీ..సర్పంచ్ ఏకగ్రీవం

**సర్పంచ్ గా బానోతు సరోజనఎన్నిక**

**హరీష్ కు గిఫ్ట్ అంటున్న గ్రామస్థులు**

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు**





నంగునూరు, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం లోని నూతనంగా ఏర్పాటు అయిన సంతోష్ నగర్ గ్రామం పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా అయింది. సర్పంచ్ గా బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు అభ్యర్థి బానోతు సరోజ ను ఏకగ్రీవంగా గ్రామస్తులు ఎన్నుకున్నారు. సంతోష్ నగర్ ఇంతకు ముందు గట్ల మల్యాల మధిర గ్రామంగా ఉండేది..సంతోష్ నగర్ కి దారి కూడా లేని పరిస్థితి ఒక గ్రామం అని తెలియని పరిస్థితి ఉండే.. అలాంటి స్థితిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో గ్రామాన్ని అభివృద్ధి చేసి కొత్త గ్రామం పంచాయతి గా ఏర్పాటు చేశారు.. కొత్త గ్రామ పంచాయతీ అయిన తరువాత మొదటి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నూతనంగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన హరీష్ కు గిఫ్ట్ గా గ్రామస్తులం అందరం ఐక్యత తో ఉండి ఏకగ్రీవం చేద్దామని నిర్ణయం తీసుకొని నేడు హరీష్ అన్నకి గిఫ్ట్ గా ఇచ్చామని సంతోషం వ్యక్తం చేస్తూ... సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బానోతు సరోజన, గ్రామస్తులు మాజీ మంత్రి హరీష్ రావు కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇదే ఐక్యత తో గ్రామ అభివృద్ధి కి పాటు పడాలని అందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.. నూతనంగా ఏర్పాటు అయినా గ్రామ పంచాయతీ కి తొలి సర్పంచ్ గా ఎన్నిక అయిన బానోతు సరోజన, గ్రామస్తులను హరీష్ రావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు..

# అంబేద్కర్ ఆలోచనలు దేశానికి దిక్సూచి



సిద్ధిపేట అర్బన్, డిసెంబర్ 06, (ప్రజా జ్యోతి) : భారత రాజ్యాంగ రూపకర్త, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజాల హరికృష్ణ అన్నారు. డా. బి . ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాల అర్పించి ఘనంగా నివాళులు తెలిపారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, సమానత్వ మార్గంలో కాంగ్రెస్ పార్టీ అనుక్షణం ముందుకు సాగుతుందన్నారు. విద్య, సమాన హక్కులు, ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరుడికి అందాలని అంబేద్కర్ ఆశయాలను నిజం చేసే దిశగా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి, సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్ అహ్మద్, కౌన్సిలర్ ఎల్లం యాదవ్, నాయకులు దాస అంజన్న, మార్క సతీష్, రాజ బహదూర్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరాలయ కమిటీ సభ్యులు ఉప్పెరెట్ల సంతోష, సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చైల్ లైన్ ఆధ్వర్యంలో అవగాహన




మిరుదొడ్డి, డిసెంబర్ 6, ( ప్రజా జ్యోతి) : బాల్యవివాహాలను నిర్మూలించి, ప్రతి బాలబాలికకు బంగారు భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అని చైల్డ్లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ అన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ సిద్దిపేట జిల్లా, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో బాల్యవివాహాల ఘటనలు నమోదవుతున్నాయనే విషయాన్ని ఆందోళనగా పేర్కొన్నారు. బాల్యవివాహాలు బాలబాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, విద్యా, ఆరోగ్య, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతుండటం విచారకరమని అన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి వివాహాలు జరిపిన తల్లిదండ్రులు, పెళ్లిలో పాల్గొన్నవారు, ప్రోత్సహించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. మైనర్ బాలికను వివాహం చేసుకున్నట్లయితే పది సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. బాల్యవివాహాలను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహం నేరం చట్టం ప్రకారం రెండేళ్ల జైలు, లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రులు, విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. చైల్ హెల్ప్ లైన్ 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల రక్షణ, సంరక్షణ కోసం 24 గంటలు పనిచేస్తుందని అధికారులు తెలిపారు. స్కూల్ డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలకు చేర్పించడం, బాల కార్మికులను గుర్తించి సముచిత సంరక్షణ కల్పించడం, బాలలపై జరుగుతున్న అబ్యూజ్ ఘటనలకు స్పందించడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా 1098కి కాల్ చేయాలని పిల్లలకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ పనులను వేగవంతం చేయాలి

### జాతరకు ముందే బలమైన మొబైల్ నెట్వర్క్ అందుబాటులోకి

కొమురవెల్లి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి): బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మనలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల అభ్యర్థుల విషయాలను వివరించడంతో పాటు, సంక్రాంతి పండుగ రోజున నూతనంగా ప్రారంభం కానున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి రైల్వే స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిపై వివరణ ఇచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రి కిషన్ రెడ్డికి అందజేశారు.మల్లన్న బ్రహ్మోత్సవాల సమయంలో మూడు నెలలపాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విచ్చేసే సందర్భంలో కొమురవెల్లిలో మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థలో తలెత్తుతున్న ఇబ్బందులను ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి మొబైల్ ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేసి, మొదటి వార జాతరకు ముందే మెరుగైన కమ్యూనికేషన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బూర్గోజు స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎక్కల్ దేవి మధు, బూర్గోజు నాగరాజు, పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికల
# సిబ్బంది ర్యాండమైజేషన్




సిద్దిపేట , డిసెంబర్ 06 ,(ప్రజాజ్యోతి) : జిల్లాలో జరగనున్న గ్రామపంచాయితీ ఎన్నికల కోసం సిబ్బంది కేటాయింపులను పారదర్శకంగా నిర్వహించేందుకు శనివారం ఉదయం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎన్నికల అబ్జర్వర్ హరితల పర్యవేక్షణలో కంప్యూటరైజ్డ్ విధానంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ మూడు విడతల్లో జరిగే ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి , సమగ్ర సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు ర్యాండమైజేషన్ పూర్తయ్యాక పిఓలు, ఏపిఓలు, ఓపిఓలకు కేటాయించిన తుది జాబితాలను సంబంధిత శాఖలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జెడ్పీ సీఈఓ రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 8న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి
### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు
### శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగును

రాయపోల్ ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): ఈ నెల 8న భద్రాచల దేవ స్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని సోమవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వ ర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భకరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారా ముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.



## ఘనంగా సరస్వతీ మాత చండీయాగం



సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):సిద్దిపేట అర్బన్ మండలం, తడకపల్లి సమీపంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ప్రాంగణంలో శ్రీ సరస్వతి ఆరామ క్షేత్రంలో సరస్వతీ మాత ఆలయ 29వ వార్షికోత్సవం ,చండీయాగం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణించాలని, ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని సూచిం చారు. చదువుతోపాటు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని దేశభక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డి ఈ రామచంద్రం, సరస్వతీ విద్యాపీఠం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి సాంబశివరావు, పాఠశాల అధ్యక్షులు శేఖరం, సహాయ కార్యదర్శి లింగమూర్తి, వీరారెడ్డి, డాక్టర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో
# అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు

మిరుదొడ్డి, డిసెంబర్ 6, ( ప్రజా జ్యోతి ) : మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో పదో వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ పెరిగి, భక్తిశ్రద్ధల నడుమ వాతావరణం పండుగగా మారింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు రాజవున్నయ్య శర్మ నేతృత్వంలో మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. హోమాలు, వేదపారాయణాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని మంగళారతులతో అమ్మవారిని ఆరాధించడం విశేషం.





భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు నీరు, ప్రసాదాలు, ఏర్పాట్లు సక్రమంగా చేసి వార్షికోత్సవానికి శోభను చేకూర్చారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం తమ ఆనవాయితీ అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణం, శ్రద్ధాభక్తులతో జరిగిన కార్యక్రమాలన్నీ వార్షికోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పురోహితులు చంద్రశేఖర్ శర్మ, రమేష్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, రెడ్డి సంఘం, మున్నూరు కాపు సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



శనివారం మండల పరిధిలోని దౌమ్మాట, సూరంపల్లి, దౌల్తాబాద్, ఇందుప్రియాల్,తిరుమలాపూర్ గ్రామాల్లోని పలు పాఠశాలలో పోలింగ్ కేంద్రాలనుపరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ,ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్



కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. దౌమ్మాట అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించారు విద్యార్థులు బాగా చదువుకోవాలని టిచర్ చెప్పినట్లు వినాలని పిల్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గఫూర్ కాద్రి ,డిప్యూటీ తాసిల్దార్ జహీర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్, డిసెంబర్ 06: ( ప్రజా జ్యోతి ) మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి.






# గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

## సర్పంచ్ అభ్యర్థి అందే రుక్మిణి రాజిరెడ్డి

దౌల్తాబాద్, డిసెంబర్ 06: (ప్రజా జ్యోతి ) ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా కోనాపూర్ సర్పంచ్ అందే రుక్మిణి రాజిరెడ్డి. శనివారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అందే రుక్మిణి రాజిరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలన్నిటిని పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు విన్నవించుకున్నారు. కోనాపూర్ గ్రామంలో సమస్యలపై ఆరా తీసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.







# అంబేద్కర్ ఆశయాల సాధనే ఏబీవీపీ లక్ష్యం



సిద్దిపేట రూరల్ , డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో రూరల్ మండలం ఇర్కోడ్ లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ ,కళాశాల ప్రిన్సిపల్ రామానుజ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పార్చన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సెమినార్లో రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనే ఏబీవీపీ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు సామాజిక సమరసతకు మార్గదర్శులుగా నిలవాలన్నారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎదుర్కొన్న అవమానాలు, అంటరానితనం, నీళ్లు తాగడానికి హక్కు లేకుండా ఉన్న పరిస్థితులను వివరించారు .ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపుదిద్దించి, భారత భవిష్యత్తుకు అంబేద్కర్ దిక్సూచి చూపారన్నారు. ఏబీవీపీ వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం అందించే విద్యార్థి సంఘం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య, నగర కార్యదర్శి పరుశురాం, జోనల్ ఇన్చార్జి అనిష్, కార్యవర్గ సభ్యులు రదీఫ్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయపోల్ సర్పంచ్ గా పుట్ట రాజును గెలిపిస్తే గ్రామ ప్రజలకు సేవ చేస్తా

**సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామ ప్రజలకు నేరుగా అందిస్తాం**

**రాయపోల్ సర్పంచ్ అభ్యర్థి పుట్టరాజు**

**సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం**

**ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి పుట్టరాజులు గెలిపించాలి**





రాయపోల్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ):- రాయపోల్ మండల కేంద్రంలో నీ సర్పంచ్ అభ్యర్థిగా పుట్ట రాజు ను గ్రామ ప్రజలు ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని పుట్ట రాజు అన్నరు గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్న గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ తాగునీరు గ్రామంలో ఉన్న సమస్యలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలుపుతానన్నారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలతో మమేకమై కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ మీ వెన్నంటే ఉంటూ గ్రామాన్ని ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు .గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని తాగునీరు, పారిశుద్ధ్యము, వీధి దీపాల సమస్య లేకుండా చూడడమే ధ్యేయంగా బరిలో నిలిచానని గ్రామ ప్రజలు దయవుంచి ఆదరిస్తారని ఆదరించాలని వేడుకున్నారు రాయపోల్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీసుకువెళ్తానని అన్నారు.





## మల్లన్న కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### 50గదులు సత్రం, రహదారి పనులకు పరిశీలన



కొమురవెల్లి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి): డిసెంబర్ 14వ తేదీన జరగనున్న శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న 50 గదుల సత్ర భవనం పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, భక్తుల సౌకర్యం కోసం వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఇంజనీర్లను ఆదేశించారు. అదేవిధంగా ఐనాపూర్ రోడ్డులో నుంచి చేర్యాల బైపాస్ వరకు ఉన్న ముఖ్య రహదారిని పరిశీలించి, కళ్యాణోత్సవ దినాన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, దేవాలయ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది సహా జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడిపల్లి కి శుభాకాంక్షలు



సిద్దిపేట,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను సిద్దిపేట జిల్లా నాయకులు మెరుగు రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తస్థాయి నుండి విద్యార్థి నాయకుడిగా ఎదిగి, శాసనసభ్యులుగా, జిల్లా అధ్యక్షుడిగా సత్యం ఎదిగిన తీరు కార్యకర్తలకు స్ఫూర్తినిస్తుందన్నారు. కష్ట పడిపనిచేయాలని సత్యం ఎప్పుడు చెబుతూ ఉంటారని, చెప్పినట్లుగానే అవకాశాలు దక్కాయన్నారు. సత్యం జిల్లా అధ్యక్ష స్థాయికి ఎదగటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# అధిక ధరలకు యూరియా అమ్మకాలు

### పట్టించుకోని వ్యవసాయ శాఖ

దౌల్తాబాద్, డిసెంబర్ 06: ( ప్రజా జ్యోతి ) రైతులకు అధిక ధరలకు యూరియా అమ్ముతుంటే వ్యవసాయ శాఖ పట్టించుకోకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని జ్యోతి ఫర్టిలైజర్ లో రైతులకు అధిక ధరలకు యూరియా అమ్ముతుండడంతో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన బ్యాగ్ పై 266 కాగా ఫర్టిలైజర్ షాపులలో మాత్రం





350 రూపాయలు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు .అధిక ధరల వసులతో పేద రైతులకు తీవ్రమైన భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు సీజన్లో ఎరువుల కోసం ఎదురుచూస్తున్న రైతులు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం బాధాకరమని అన్నారు.వ్యవసాయ శాఖ మాత్రం దుకాణదారులకు కొమ్ముకాస్తూ రైతులను పట్టించుకోకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యలను పట్టించుకోని రైతులకు వ్యవసాయ శాఖ అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు యూరియాను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా దుకాన్ దారులపై చర్యలు తీసుకొని ఎవరైతే దుకాణ యజ మానులు అధిక ధరలకు యూరియా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని దుకాణాలను సీజ్ చేయాలని విన్నవించుకుంటున్నారు.

# విజయవంతమైన మినిమల్లీ ఇన్వేసివ్ బైపాస్ శస్త్రచికిత్స




### యశోద హాస్పిటల్ వైద్య బృందం మరో ఘనత

సిద్దిపేట,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి): మరో అరుదైన శస్త్ర చికిత్స విజయ వంతమైనదని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులు తెలిపారు. సిద్దిపే టకు చెందిన 60 ఏళ్ల గుండె రోగి సింగిరెడ్డి నరసింహ రెడ్డికి మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతిలో గుండె బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించా మన్నారు. ఈ ఆధునిక శస్త్రచికిత్స ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో యశోద హాస్పిటల్ స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమా వేశం నిర్వహించింది. యశోద హాస్పిటల్ సివిటిఎస్ సర్జన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ విశాల్ ఖానాటే నేతృత్వంలో వైద్య బృందం ఈ శస్త్రచికిత్సను పూర్తి చేసింది. తేలికపాటి గుండెపోటు వచ్చిన అనంతరం రోగి సిద్దిపేటలోని ఒక ఆసుపత్రిలో యాంజియోగ్రఫీ పరీక్ష చేయించుకోగా, గుండె రక్తనాళాల్లో అడ్డంకులు ఉన్నట్లు గుర్తించారు. బైపాస్ శస్త్రచికిత్స అవసరమని సూచించ దంతో, రోగి బంధువు భాస్కర్ రెడ్డి సలహాతో అతన్ని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్కు తరలించారు.రోగికి మినిమల్లీ ఇన్వేసివ్ హార్ట్ సర్జరీ విధానం గురించి పూర్తి వివరాలు అందించిన తర్వాత, కేవలం రెండు నుండి మూడు చిన్న కోతలతో ఈ ఆధునిక శస్త్రచికిత్సను డాక్టర్ విశాల్ ఖానాటే విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో పెద్ద కోతలు లేకపోవడంతో రోగికి తక్కువ నొప్పి, ఇన్ఫెక్షన్ అవకాశం తగ్గడం, గాయం త్వరగా నయం కావడం, కోలుకునే వేగం అధికంగా ఉండడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నట్లు వైద్యులు వివరించారు. సాధారణంగా నాలుగు నుండి ఐదు రోజుల్లోనే రోగిని డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.మినిమల్లీ ఇన్వేసివ్ గుండె శస్త్రచికిత్స ఓపెన్ హార్ట్ సర్జరీకి సమర్థవంతమైన ప్రత్యామ్నా యమని, చిన్న కోతల ద్వారానే గుండె శస్త్రచికిత్సలు నిర్వహించగలిగే అత్యాధునిక వైద్య సాంకేతికతగా ఇది అభివర్ణించారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సేవల గురించి మరిన్ని వివరాల కోసం రాజిరెడ్డి (9154975848), వెంకటేశ్వర్ రెడ్డి (9063126571)ను సంప్రదించవచ్చని హాస్పిటల్ ప్రతినిధులు సూచించారు.

# అధికంగా మద్యం సేవించడంతో వ్యక్తి మృతి

### కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### దుబ్బాక ఎస్సై కీర్తి రాజు వెల్లడి

దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 06( ప్రజా జ్యోతి: అధికంగా మద్యం తాగడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దుబ్బాకలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాలు... దుబ్బాక పట్టణానికి చెందిన చెక్కపల్లి సుధాకర్(45) వ్యవసాయం, కూలి పనులు చేసేవాడు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలంలో గడ్డి మందు కొట్టేందుకు కుమారునితో కలిసి వెళ్లి, ఇంటికి తిరిగి వచ్చాడు. అనంతరం బయటకు వెళ్తున్నానంటూ వెళ్లి పట్టణంలోని ఒక బార్ అండ్ రెస్టారెంట్లో అధికంగా మద్యం తాగి, అక్కడే కిందపడ్డాడు. దీంతో కొంతమంది స్థానికులు అతన్ని ఆటోలో ఇంటికి తీసుకువచ్చి పడుకోబెట్టారు. కొంత సమయం తర్వాత భార్య అతన్ని లేపిన లేవకపోవడంతో,



కంగారుపడి దుబ్బాక 100 పడకల ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి సుధాకర్ మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుని భార్య రాజమణి ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## సీఎం, రాష్ట్ర మంత్రులపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

# అనుచిత వ్యాఖ్యలు సరికావు





**బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ ను గెలిపించిన రోజు డిసెంబర్ 3 సభ నిర్వహించుకోవడంలో తప్పేముంది**

**హుస్నాబాద్ అభివృద్ధి, సంక్షేమంకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**సొంత పార్టీ వారిని గుర్తు పెట్టుకోలేని వారు పొన్నంను విమర్శించడం సిగ్గుచేటు**

**గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పూర్తి చేస్తే నీటిని ఎందుకు విడుదల చేయలేదు**

**గండిపల్లి ప్రాజెక్టు నిర్మించకుండా నిర్లక్ష్యం వహించారు**

**రాత్రి రాత్రికే గుడాటిపల్లె ప్రజలను ఎందుకు ఖాళీ చేయించారు**

**సెంటిమెంట్ గా వాడుకున్న హుస్నాబాద్ ను అభివృద్ధి చేయలేదు**

**సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి**

హుస్నాబాద్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి ):తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 2 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభకు పాల్గొని సుమారు 246 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిన రోజు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపించిన రోజు, హైదరాబాద్ లో గత బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన ప్రగతి భవన్ కంచెను కూల్చిన రోజు డిసెంబర్ 3 అన్నారు. హుస్నాబాద్ లో స్థానిక సంస్థల ఓట్ల కోసమే సభ నిర్వహించారని దాదాపు 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన సతీష్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, స్థాయికి తగ్గ మాటలు మాట్లాడాలని ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు వాళ్ల పార్టీ వారికే అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహకరిస్తే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి బిఆర్ఎస్ నాయకులకు మంత్రి పదవులు వచ్చాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అప్రజా స్వామి గంగా ఉద్యమకారులందరినీ అణచివేసింది అన్నారు. ఉద్యమకారులను ద్రోహం చేసి అధికారం సాధించారని అన్నారు. హుస్నాబాద్ ను సెంటిమెంట్ గా పేర్కొంటూ అభివృద్ధి మాత్రం గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల లలో ప్రాజెక్టులు పూర్తి చేశారని ఈ ప్రాంత గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులో పూర్తికి నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రాంత అభివృద్ధికి సహకరించని వారికి మద్దతు తెలపడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను గుర్తుపట్టని మాజీ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ను అవగాహన రాహిత్యంతో మాట్లాడడం, విమర్శించడం మానుకోవాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును 98 శాతం పూర్తి చేసామన్న సతీష్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలనడం హాస్యాస్పదం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్కన్నపేట రహదారి 37 కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తే కనీసం మరమ్మతులు చేయలేదని నేడు తుమ్మ చెట్లతో ప్రయాణంకు ప్రమాదకరంగా మారింది అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన16 కిలోమీటర్ల ప్రధాన కాలువ సముద్రాల గ్రామం వరకు నిర్మిస్తే నిర్లక్ష్యం చేశారన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే 12.5 కిలోమీటర్ల సొరంగ మార్గం నిర్వహిస్తే మోటర్లు బిగించి నీటిని వదిలి ట్రయల్ రన్ చేశామని గొప్పలు చెప్పుకున్నారని తెలిపారు. గండిపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన మోటర్లు పైపులు తుప్పు పట్టి పోయాయని, ప్రాజెక్టును ఎందుకు నిర్మించలేదని నిలదీశారు. 5 సంవత్సరాలలో ప్రాజెక్టు నిర్మించకపోతే రైతుల వద్ద నుండి తీసుకున్న భూమి తిరిగి వారికి అప్పజెప్పాలని అలాకాకుండా 1603 ఎకరాలు, 5 గ్రామాలు తోటపల్లి గ్రామాలకు సంబంధించిన రైతుల భూములు తిరిగి ఇవ్వడానికి 5, 6 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేశారని తెలిపారు. గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా గుడాడిపల్లి గ్రామస్తులను రాత్రికి రాత్రి ఎందుకు ఖాళీ చేయించారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన బిఆర్ఎస్ కాంగ్రెస్ హామీలు నిలబెట్టాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టణంలో దాదాపు 82 కోట్లతో 250 పడకల ఆసుపత్రి ప్రజలకు ఉపయోగకరంగా నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను పట్టణ సమీపంలో నేర్పించాలని స్థలం స్వీకరించి విన్నవించిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందోనని పట్టణానికి దూరంగా ప్రజలకు భారంగా నిర్మించారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించినవేనని గుర్తు చేశారు. నేషనల్ హైవే రహదారికి అడ్డంగా ఉన్న టాయిలెట్లను తొలగించడంపై రాజకీయం చేశారన్నారు. బస్టాండుకు తొలగించిన టాయిలెట్లకు 500 మీటర్లు కూడా లేదని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ కు మాట్లాడే హక్కు లేదు: సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య హెచ్చరించారు. గత ప్రభుత్వ హయంలో గౌరవెల్లి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవని, కాలువల భూ సేకరణ లేదని, భూ నిర్వాసితులకు పరిహారం కూడా చెల్లించలేదని మండిపడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కూల్చడంపై అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని త్వరలోనే 20050 పడకల ఆసుపత్రి నిర్మించి చూపిస్తాం అన్నారు. ఇండోర్ స్టేడియంలో కూల్చి కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మించారని ప్రస్తుతం నిరుపయోగంగా ఉందన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ కూల్చి రైతు బజార్ నిర్మాణం చేపడతామని నిర్లక్ష్యం చేశారన్నారు.హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

---



## రాజ్యాధికార సాధనే అంబేద్కర్ కు నిజమైన నివాళి

### తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి

రాయపోల్ ,డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): గజ్వేల్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్, డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత వర్గాలకు భూస్వాములకు విద్యావంతులకు మాత్రమే వర్తింపజేసే ఓటు హక్కును సమాజంలో ఉన్న చిట్టచివరి పేదవాడికి సైతం ఉండాలని ఓటు హక్కు సాధించిపెట్టిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు అనుభవిస్తున్న దళిత బహుజనులందరూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి మత గ్రంథాలను చదివి పాటించడం ద్వారా స్వర్గం నరకం వస్తుందో లేదో ఎవరికి తెలియదు కానీ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా ఆచరిస్తే మన తలరాతను మనమే మార్చుకోవడం కాకుండా దేశం యొక్క రోగతిని సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది, ఈ దిశలో దళిత బహుజన యువకులందరూ రాజ్యాధికార సాధన దిశగా పయనిస్తూ రాజ్యాధికారాన్ని సాధించిన రోజే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు, స్వామి, సంగపురం నర్సింలు, మన్నె కృష్ణ, కిష్టయ్య, నాగరాజు ,కిష్టపురం యాదయ్య, ప్రజా సంఘాలు దళిత సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

---

# రాజ్యాంగ పరిరక్షణకై అందరం ఏకం కావాలి

### దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



హుస్నాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి):దేశంలోని ప్రజలందరి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించాడని, పార్టీలకు అతీతంగా దళితులు, బహుజనులు, మైనారిటీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా నికి నాయకులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవి, రచయిత ముక్కెర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలోని పౌరులందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, నిర్భయంగా బతికేలా భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించాడని అన్నారు. జీవితాంతం బడుగుల అభ్యున్నతి కోసం శ్రమించాడని తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి, మహిళల అభివృద్ధి గురించి నిరంతరం శ్రమించాడని అన్నారు. ఆయన త్యాగాన్ని నేటితరం అవగాహన చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, మాజీ కౌన్సి లర్లు చిత్తారి పద్మ, సరో జన, వల్లపు రాజు, ప్రజా సంఘాల నాయకులు కొ య్యడ కొమురయ్య, బత్తుల చంద్రమౌళి, వెన్న రాజు, గొర్ల ఐలేష్ యాద వ్, గడిపే కొమురయ్య, నాయకులు బంక చందు, బూరుగు కృష్ణస్వామి, గడిపే బాలు, పెరు మాండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, కైలు నాయక్, బోయిని రాజ మల్లయ్య, పచ్చిమట్ల రాధ, బోయిని కమల తదితరులు పాల్గొన్నారు.





## ఖాత సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

### ఏడు వార్డుల ఎన్నిక కూడా ఏకగ్రీవమే



నంగునూరు,డిసెంబర్ 6(ప్రజా జ్యోతి): నంగునూరు మండలం ఖాతా గ్రామ సర్పంచ్ పదవితో పాటు, ఏడు వార్డులకు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ పదవికి ఖాతా గ్రామానికి చెందిన పుల్లూరి రజిత, పుల్లూరి రేణుక, పుల్లూరి సోని నామినేషన్ వేశారు. వీరిలో పుల్లూరి రజిత, పుల్లూరి రేణుక తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పుల్లూరి సోని ఒక్కరే బరిలో మిగిలారు. దీంతో సోనీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉందిఖాతా గ్రామ పంచాయతీలో మొత్తం ఎనిమిది వార్డులు ఉండగా వీటిలో ఏడు వార్డులలో నామినేషన్ సంహరణ అనంతరం ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే బరిలో మిగిలారు. దీంతో నల్ల మమత (1వవార్డు), ఆరేపల్లి మహేందర్ (2వవార్డు),, వేముల శ్రీనివాస్(3వవార్డు), సోలిపురం సుజాత(4వ వార్డు), పోతిరెడ్డి తిరుపతి(5వ వార్డు), సందిటి రజిత( 6వ వార్డు), ఆరేపల్లి సురేశ్(8 వ వార్డు) వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడవ వార్డులో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం శివరాత్రి కనకవ్వ, శివరాత్రి కవిత పోటీలో ఉన్నారు. ఈ వార్డుకు ఈనెల 14 వ తేదీన ఎన్నిక జరుగుతుంది

## సిద్ధన్నపేటలో రెండు వార్డులు ఏకగ్రీవం

సిద్ధన్నపేటలో రెండు వార్డుల ఎన్నిక ఏకగ్రీవం అయింది. పదవ వార్డులో ముత్యాల శోభ ఒక్కరే నామినేషన్ వేశారు. రెండవ వార్డులో బొల్లు రఘుపతితో పాటు, మహమ్మద్ ఇర్ఫాన్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి మహమ్మద్ ఇర్ఫాన్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో పదో వార్డు సభ్యునిగా బొల్లు రఘుపతి ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. మిగిలిన వార్డులలో ముఖాముఖి పోటీ నెలకొనగా సర్పంచ్ పదవికి అనరాజుల రోహిణి, ఆదిమూలం మైసయ్య, బండి ప్రశాంత్, బెదురు తిరుపతి, బెదురు మల్లేశం, సంగు పురేందర్ పోటీలో ఉన్నారు.

## సంతోష్ నగర్ సర్పంచి పదవి ఏకగ్రీవం

నంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయింది. సర్పంచి పదవికి బానోతు భాస్కర్, బానోతు సరోజన నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసే సమయానికి బానోతు భాస్కర్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో బానోతు సరోజన ఎన్నిక ఏకగ్రీవం అయింది. సంతోష్ నగర్ గ్రామపంచాయతీలో ఆరు వార్డులు ఉండగా మొదటి వార్డు సభ్యునిగా వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన ఐదు వార్డులకు ఈనెల 14వ తేదీన ఎన్నిక జరగనున్నది.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి ఉత్సవాలు

దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 06( ప్రజా జ్యోతి): దేశ ప్రజలంతా సమానత్వంగా నిర్భయంగా స్వేచ్ఛగా బ్రతకాలని సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొక్కెడగల్ల స్వామి అన్నారు. శనివారం రోజున అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని ప్రజలందరి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించాలని పార్టీలకతీతంగా దళితులు బహుజనులు మైనార్టీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని వారు ఆకాంక్షించారు అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అక్కులు కల్పించాలని జీవితాంతం బడుగుల అభ్యున్నతి కోసం శ్రమించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు గుర్తు చేశారు. అలాంటి మహనీయుని ఆశలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని అన్నారు.

## దుబ్బాక పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

దుబ్బాక పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను



అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన

### గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్



కోహెడ, డిసెంబరు 04 (ప్రజా జ్యోతి) : జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలపై శుక్రవారం అవగాహన కల్పించారు గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్. రోడ్డుపై నడవేటప్పుడు ఎడమవైపునే నడవాలనీ, ప్రమాదాలు నివారించేందుకు సిగ్నల్స్ను గమనిస్తూ ప్రయాణించాలనీ తెలిపారు.

మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్టపరంగా నేరమని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే అనేక ప్రమాదాలు తప్పించుకోవచ్చని ఎస్ఐ నిరేష్ చెప్పారు. మెయిన్ రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా వాహనాలు పరిశీలించి మాత్రమే దాటాలని, ఎల్లప్పుడూ ఫుట్పాత్లపైనే నడవాలని సూచించారు. కారణము లేని మరణం రోడ్డు ప్రమాదం మాత్రమే కాబట్టి వాహనదారులు సైన్బోర్డులు, సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయుల ఆరాధ్యుడు అంబేద్కర్

చిన్నకోడూరు,డిసెంబర్06,(ప్రజా జ్యోతి):భారత రాజ్యాంగ రూపకర్తగా, పీడిత వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు అంబేద్కర్ నాయకత్వం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలుగా నిలిచిపోయిందని భారాస పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కొనియాడారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో ఉన్న అసమానతలను ఉద్యోగం, విద్య, రాజకీయాలలో సమాన అవకాశాల ద్వారా తొలగించాలన్న ఆయన సంకల్పం ఎన్నో తరాలకు దారి చూపిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర, భారాస నాయకులు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే స్వగ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం

## గ్రామస్తులంతా ఐక్యమత్యంతో సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక








దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే స్వగ్రామంలో సర్పంచును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇద్దరు పోటీ పడగా ఒకరిని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరచూపి రాజీ కుదుర్చారు. దుబ్బాక మండలం పోతారం గ్రామం , ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామం. గ్రామంలో ఇద్దరు సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఎలాగైనా ఒకరు రాజీ పడాలని కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించడంతో, ఒకరు నామినేషన్ ఉపసంహరించు కున్నారు. గ్రామానికి చెందిన సల్కం రేణుక ఏకగ్రీవం కావడంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేయడంతో పాటు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్తులంతా ఏకతాటిపై ఉంది, ఏకగ్రీవం చేయడం శుభ పరిణామం అన్నారు. తమపై నమ్మకంతో సర్పంచ్ బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులకు రుణపడి ఉంటానని సల్కం రేణుక తెలిపారు. ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.

## తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక




తాళ్లపల్లి సర్పంచ్ గా నీల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1వ వార్డు గొడుగుపల్లి నాగరాజు,, 2వ వార్డు గడ్డం యాదగిరి, 3వ బోడోల అంజయ్య,4వ వార్డు బొమ్మరపు సుకన్య, 5వ వార్డు గోదా శృతి, 6వ మంగమొళ్ల మారుతి,7వ వార్డు పాతూరు నవీన్ గౌడ్, 8వ వార్డు వెలుపల సత్తవ్వ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ప్రపంచ గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### గజ్వేల్ మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి
### సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి
### పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు

గజ్వేల్ డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు.అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూౌకుంట నర్సారెడ్డి,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి, పిసిసి నాయకులు గంప వేణుగోపాలరావు స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని కొనియాడారు. ముఖ్యంగా దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఆయన ఒకరిని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు విమర్శించారు. అయితే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసినట్లు చెప్పారు. కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో అట్టడుగున నిలిచిన దళిత బహుజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపు కు సర్వే







గజ్వేల్ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):దేశవ్యాప్తంగా వెస్ట్ పిక్కర్స్ ను నమస్తే పథకం ద్వారా గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ శాఖ మంత్రి అధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు.అందులో బాగాం గా తెలంగాణ రాష్ట్రం లో మున్సిపల్ శాఖ,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంస్థలు సర్వే నిర్వహిస్తున్నారు.శనివారం నాడు గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం లో ప్రారంభ సమావేశం జరిగినది. గజ్వేల్ మున్సిపల్ పరిధలో వెస్ట్ పిక్కర్స్, వ హెయిర్ పిక్కర్స్, పాత ఇనుప సామను,పెపర్ లు కొనుగోలు చేస్తు ఉపాధి పొందుతున్న అసంఘటిత కార్మికులను నమస్తే పథకం దగవారా గుర్తించి యాప్ లో వివరాలను పొందుపరుస్తున్నామని డిబిఅర్సి సమన్వయ కర్త జాన్ మైఖేల్ తెలిపారు. ఈ పథకం ద్వారా గుర్తించిన కార్మికుల కు భవిష్యత్తు లో ఆరోగ్య భీమా,వారి పిల్లల ఉన్నత చదువులకు స్కాలర్షిప్ లు అందే అవకాశం వుందన్నారు.మా వాలింటర్లు కార్మికుల పని ప్రదేశంలో, ఇంటివద్ద సర్వే చెస్తామని సర్వే ను సద్వినియోగం చెసుకొవాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,డిబిఅర్సి సమన్వయ కర్త హెమ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు,వెస్ట్ పిక్కర్స్ పాల్గొన్నారు.